జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 12 నవంబర్ 2026 పేజీలు:21



రేషన్ కార్డుల పంపిణీ

- గ్రామ సర్పంచ్ నాగేష్

ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ నాగేష్ ఆధ్వర్యంలో 200 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు.

వివరాలు 2లో

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం



- ప్రభుత్వానికి తోడుగా ఉచిత వైద్య సేవలు అందించడం శుభ పరిణామం

- పేదలకు నయా పైసా ఖర్చు లేకుండా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, కాకతీయ సేవా సమితిని ప్రశంసించిన మంత్రి ఉత్తమ్- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి- శంకర నేత్రాలయ సహకారంతో కంటి ఉచిత శస్త్రచికిత్స శిబిరం ప్రారంభం- వైద్య పరికరాల కొనుగోలుకు నిధులు ఇస్తా - ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి

కోదాడ టౌన్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కోదాడ బైపాస్ రోడ్డులోని కాకతీయ సేవా సమితి కళ్యాణ మండపంలో శంకర నేత్రాలయ సహకారంతో రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందారావులతో కలిసి ప్రారంభించారు.

వివరాలు 2లో

నేనున్న.... తుంగతుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా!



- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత: ఎమ్మెల్యే మందుల సామేలు
- నిమ్స్ స్థాయి వైద్య పరికరాలు తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలోనూ ఉండాలి
- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి.. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి
- ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్‌పై చర్యలు తప్పవు
- తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రిని పరిశీలించి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను బుధవారం పరిశీలించి,వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో

నేనున్నా... తుంగతుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా!

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రతిరోజూ ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తున్నారు? వారికి ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు? వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతున్నారా? ఆసుపత్రిలో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశానికి సంబంధిత అధికారులు, సిబ్బంది అందరూ ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

నిమ్స్ స్థాయి వైద్య సదుపాయాలు తుంగతుర్తిలోనూ ఉండాలి

వ్యక్తికి ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యులను ప్రజలు దేవుళ్లతో పోలుస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ఆధునిక సదుపాయాలు తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిలోనూ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంద పడకల ఆసుపత్రిని అన్ని విభాగాలతో కూడిన పరిపూర్ణమైన ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ



ఇచ్చారు. వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వైద్యుల నివాస సమస్యను పరిష్కరించేందుకు డాక్టర్స్ క్వార్టర్స్ నిర్మాణానికి కూడా కృషి చేస్తానన్నారు.

ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యతే ముఖ్యం

వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిర్మాణంలో ఎక్కడైనా నాణ్యత లోపాలు కనిపిస్తే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న ఆసుపత్రి భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడేలా పటిష్టంగా నిర్మించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

విద్యా రంగంలోనూ అభివృద్ధి పనులు

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని సామేలు తెలిపారు. తిరుమలగిరిలో జూనియర్ కళాశాలను తీసుకురావడంతో పాటు, తొండ గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం జరుగుతోందని వివరించారు. అడ్డగూడూరులో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మద్దిరాల, నూతనకల్ మండలాల మధ్యలో



మరో జూనియర్ కళాశాల ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వైద్య, విద్యా రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రతి పేద విద్యార్థికి మెరుగైన విద్య, ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేలు పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వెలుగు పల్లి లోని దుర్గమ్మ చెరువు వద్ద పదివేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న గోదాం నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ నిర్మల్ కుమార్, తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కొండ రాజు, పొన్నాల సృజన్ కుమార్, మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు,వివిధ మండలాల అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ అభినందనీయం

మొదటిపేజీ తరువాయి





ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి తోడుగా నిలుస్తూ పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న కాకతీయ సేవా సమితి ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపీ రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఉచిత సేవలను మరింత వేగవంతం చేసేందుకు అవసరమయ్యే ఆధునిక వైద్య పరికరాల కొనుగోలు కొరకు తన



ఎంపీ నిధుల నుంచి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా మొదటి రోజు 200 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, రావిళ్ల సీతారామయ్య, పోటు రంగారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావు, మార్తి మాధవరావు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజిరెడ్డి, జిపిఓ మహేష్ ,పంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి, రేషన్ డీలర్ కళ్లెం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కార్యా లయం లొ మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు





భువనగిరి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లొ మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్,కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా,మౌలానా చిత్రపటానికి పూల మాల వేసి మైనారిటీ లు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మైనారిటీ నాయకులు మాట్లాడుతు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,ఇస్లామిక్ వేదాంతవేత్త.జననం: నవంబరు 11,1888 (మక్కాలో)జన్మించారని మరణం,ఫిబ్రవరి 22,1958 లొ జరిగిందని అన్నారు. అదే విధంగా విద్యా శాఖ మంత్రిగా: 1947 నుండి 1958 వరకు,11 సంవత్సరాలు సేవలందిం చారని గుర్తు చేసారు. ప్రధాన,సంస్కరణలు,1951లో తొలి ఐఐటీ (ఖరగ్పూర్) ఏర్పాటు1953లో విశ్వ విద్యాలయ నిధుల సంఘం (యూజీసీ) ఏర్పాటు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐ సి టి ఈ), మరియు ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసీసీఆర్) స్థాపన, మరియు జర్నల్స్ పత్రికలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్- హిలాల్' (1912),అల్-బలాగ్' పత్రికలను నిర్వహిం చారని ప్రముఖ రచనలు 'ఇండియా విన్స్ ఫ్రీడమ్', గుబార్-ఎ-ఖాతిర్'.పురస్కారాలు: 1992లో మరణానంతరం భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందని మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్గ దర్శకం లొ యువత నడవాలని ఆయన ఆశయాల సాధన కు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లొ హెల్త్ ఎంప్లాయిస్ పబ్లిక్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు జమాల్ షరీఫ్ ఫారోఖి,టీపీసీసి స్పోక్స్ పర్సన్ ఎండీ అతహర్,రిటైర్డ్ ఉద్యోగి గౌరీ మైనారిటీ,జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్, మైనారిటీ ఉద్యోగులు ఎండీ సాజిద్ ఎండీ ముజఫ్ఫర్ ఎండీ యాసీన్ ఎండీ అంజద్,ఎండీ అబ్మత్ తదితరులు పాల్గొన్నారు.

కోతులను కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి

కౌన్సిలర్ పాల్తీయ వెంకటేష్ డిమాండ్







భువనగిరి,నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

కోతులు కుక్కలను పట్టుకొని ప్రజల ప్రాణాలను రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కు మూడో,వార్డు కౌన్సిలర్ పాల్తీయ వెంకటేష్ కో ఆప్షన్ మెంబర్ మరియు వార్డు సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ,వార్డు రాయగిరి పరిధిలో గత కొంత కాలంగా కోతులు,మరియు వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయి,కోతులు గుంపులుగా ఇళ్ళలోకి, వీధుల్లోకి వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని చిన్న పిల్లల చేతిలోని ఆహార పదార్థాలను లాక్కోవడం ఇళ్ళలోకి దూరి వస్తువు లను,పాడు చేయడం వృద్ధులపై,పిల్లలపై దాడి చేయడం వంటి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపడానికి కూడా తల్లిదండ్రులు భయపడుతున్నారని తెలిపారు.అదే విధంగా వీధి కుక్కలు,కూడా విపరీతంగా పెరిగిపోయి,స్కూలుకు వెళ్ళే పిల్లలను,ద్విచక్ర వాహనదారులను వెంబడించి కరవడం, గాయపరచడం జరుగు తున్నదని,రాత్రి వేళల్లో కుక్కల అరుపులతో ప్రజలు నిద్ర లేకుండా ఇబ్బంది పడుతున్నారు.కుక్క కాటు వలన రేబిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని కావున,వెంటనే స్పందించి అటవీ శాఖ వారి సహకారంతో కోతులను పట్టుకొని వేరే ప్రాంతానికి తరలించాలని మరియు వీధి కుక్కలను పట్టుకొని స్టెరిలైజేషన్ /వ్యాక్సినేషన్ చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకొని,3వ వార్డు రాయగిరి ప్రజలకు భద్రత కల్పించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమం లొ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ మహ్మద్ ఫసియొద్దిన్ మరియు బొజ్జ నవీన్,గోగికారి రామెజీ సన్ని తదితరులు పాల్గొన్నారు...



నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయిపల్లి స్టేజీ వద్ద ఉన్న ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తన గన్‌మెన్ గట్టి గౌర్ల కిరణ్, లక్ష్మి దంపతుల కుమార్తె సౌజన్య, కుమారుడు గౌతమ్‌ల పట్టు వస్త్రాలంకరణ వేడుకలో తన సతీమణితో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మందుల సామేలు కుటుంబ సభ్యుల రాకతో సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. వేడుకలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

నైపుణ్యమే ఉపాధికి బాట

- పారిశ్రామిక పర్యటనతో విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన

గరిడేపల్లి,నవంబర్ 11(ప్రజా జ్యోతి):



చదువుతో పాటు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉపా ధి అవకాశాలను సులభంగా అందిపు చ్చుకోవచ్చని శ్రీ స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ వసంత అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎంశ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు విద్యాభ్యాసంలో భాగంగా భూదాన్ పోచంపల్లిలోని శ్రీ స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఆర్ టిఆర్ఐ)ను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వృత్తి విద్య ప్రాధాన్యత, వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభి వృద్ధికి అందుబాటులో ఉన్న శిక్షణా విధానాలపై అవగాహన కల్పించారు.వృత్తి విద్యలో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంస్థ తరఫున సహకరి స్తామని ప్రొఫెసర్ వసంత వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు వృత్తి నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు.వృత్తి విద్యతో స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు.ఇలాంటి పారిశ్రామిక పర్యటనలు విద్యా ర్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్,వీరభద్రం, విష్ణువర్ధన్,డాక్టర్ కందుల శివ కృష్ణ,చిన్న బాలయ్య,మల్లికార్జు న్ రెడ్డి,వృత్తి విద్యా అధ్యాపకు లు శ్రీనివాస్,రాజేష్,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

ఆలేరు నవంబర్ 11(ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలోని వంటగది భోజనశాల మరుగుదొడ్లు విద్యార్థినీల వసతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం వసతి సౌకర్యాలు పారిశుధ్య నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినిలతో మాట్లాడి విద్యాబోధన పాఠశాలలో కల్పిస్తూ సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదవాలని గుర్తు చేశారు. ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. సబ్జెక్టులో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి మళ్లీ చెప్పించుకోవాలన్నారు. కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. అనంతరం ఉన్నత విద్యతో పాటు ఐటిఐ పాలిటెక్నిక్ తదితర సాంకేతిక విద్య కోర్సులు వివిధ పోటీ పరీక్షలు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మైనార్టీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ కవిత, ఎమ్మార్వో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా ఆజాద్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

కోదాడలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

కోదాడ టౌన్, నవంబర్ 11(ప్రజా జ్యోతి)



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన 138వ జయంతి వేడుకలను కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షుడు బాజన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వంగవీటి రామారావు గ్రంథాలయ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మౌలానా ఆజాద్ చేసిన త్యాగాలు, విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు కంపాటి శ్రీను, వార్డు కౌన్సిలర్ షఫీ, కౌన్సిలర్ నరసయ్య, గంధం యాదగిరి, పంది తిరుపతయ్య, ఖలీల్, హస్నా, షఫీ, బాగ్దాద్, షేక్ గోరే సాహెబ్, హసీం భాయ్, జానీ బాబా, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏఈఓ లింగయ్య తనిఖీలు..

రైతులకు పలు సూచనలు

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ మండలం పాలెం క్లస్టర్ పరిధిలోని నోముల, టేకులగూడెం ఎక్స్‌రోడ్ పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నోముల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లింగయ్య సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతం (మాయిశ్చర్), నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు.నిబంధనల ప్రకారం తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని అదే రోజు లోడింగ్ చేసి తరలించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని పరిస్థితి ఉందని, రైతులు కొనుగోలు కేంద్రం నుంచి వెళ్లే ముందు తమ ధాన్యంపై తప్పనిసరిగా పట్టాలు కప్పుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తనకు నేరుగా ఫోన్ చేసి తెలియజేయాలని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఏఈఓ లింగయ్య భరోసా ఇచ్చారు.రైతుల ధాన్యం వర్షానికి తడవకుండా, కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు కేంద్ర నిర్వాహకులు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



మాండ్రలో ఘనంగా హనుమాన్ మాలాధారణ

నార్కట్ పల్లి, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి మండల పరిధిలోని మాండ్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప స్వామిశ్రీ హనుమాన్ స్వాములు మాలాధారణ కార్యక్రమం అర్చకులు గురుస్వామి బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ శ్రీ ఆంజనేయ స్వామి సిందూర లేపనం శ్రీ ఆంజనేయ స్వామి అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలనులకు పంచామృత అభిషేకం ఆకుపూజ పుష్ప అలంకరణ అనంతరం అయ్యప్ప స్వామి శ్రీ ఆంజనేయ స్వాముల మాలాధరణ కార్య క్రమం నిర్వహించారు ఈ కార్యమలో గురు స్వాములు గురుజ రాములు స్వామి, గురిజవీర స్వామి, సింగపంగ రామలింగయ్య,అలుదాసు రాజు,శివ,నూనే పరమేష్,మల్లె బోయిన అయిలయ్య, జేరిపోతులస్వామి, దొండ మహేష్,శివ,గుండె దుర్గయ్య,చిట్యాల నుండి సైదులు బృందం నార్కట్ పల్లి చిట్యాల రామన్నపేట మండలం నుండి స్వాములు మండల దీక్ష మాలాధరణ వెయ్యడం జరిగింది.



దేవరకొండలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

యశోద హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

దేవరకొండ, నవంబర్ 11,(ప్రజా జ్యోతి) :





ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో యశోద హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ప్రారంభించారు. ఆయన సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించేలా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ గాజుల ఉషారాణి, అధ్యక్షురాలు వనం మణిమ్మ, కార్యదర్శి సింగిశెట్టి జ్యోత్స్న, కోశాధికారి పానుగంటి రాధ, గాజుల రాజేష్, వనం భిక్షమయ్య, బీఆర్ఎస్ నాయకులు రాఘవచారి, రామకృష్ణ, సత్యం, నరేందర్, నరసింహ నాయక్, బాబా, చిత్రం యేసబు, లక్ష్మణ్, విజయ్, కోటేష్, భీమా నాయక్, జాగ్రూ బావోజీ, అరుణ్ నాయక్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మండల స్థాయి క్రీడోత్సవాలు

ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి .ఎర్ర లక్ష్మీ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, క్రీడలు వారి మానసిక శారీరక భావోద్వేగాలను పెంపొందిస్తాయని, తల్లిదండ్రులు వారికి సహాయ సహకారాలు అందించాలని, ప్రభుత్వము కూడా దివ్యాంగులకు ఎన్నో రకాల విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉన్నదని, మరియు దివ్యాంగుల హక్కులను గౌరవించాలని వారికి చేయూతనివ్వాలని తెలియజేశారు. వీరికి ఆటలు పాటలు మరియు వివిధ రకాల క్రీడలను నిర్వహించడం జరిగింది దీనిలో అందరూ విద్యార్థులు ప్రథమ ద్వితీయ బహుమతులను గెలుపొందారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి శ్రీనివాస్, స్పెషల్ ఎస్ జి టి రమేష్, యమ్ఆర్సి సిబ్బంది రాధిక, తిరుపతి, బాబా మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ఆరో తారీఖు నాడు శుక్రవారం రోజు జరగబోయే జిల్లాస్థాయి క్రీడల పోటీలను కూడా అందరూ దివ్యాంగ భవిత సెంటరు విద్యార్థులు వివిధ పాఠశాల చదువుకునే దివ్యాంగ విద్యార్థులు అందరూ పాల్గొనాలని మండల విద్యాధికారి ఆహ్వానిస్తున్నారు.

13 సంవత్సరాలుగా స్వాములకు అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యం

- గాలి శ్రీనివాస్ నాయుడు సేవా దృక్పథం అభినందనీయం - ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ

కోదాడ టౌన్ ,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):





దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులకు గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి కొనియాడారు. బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదాడ మున్సిపల్ చైర్మన్ యెర్నేని కుసుమా వెంకటరత్నం బాబు, నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి స్వాములకు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ మాల ధారణ లో ఉన్న స్వాముల ఆకలి తీర్చడం గొప్ప పుణ్యకార్యమని తెలిపారు. 13 ఏళ్లుగా ఒకే నిష్ఠతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపిస్తున్న గాలి శ్రీనివాస్ నాయుడు బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చైతన్య నాయక్, సైదా నాయక్, దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగానికి వీఆర్ఎస్..

పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలోకి యార్మల శ్రీనివాస్ గౌడ్!

నల్లగొండ నవంబర్ 11:(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధం నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ భద్రత, పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా నల్లగొండ: ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాన్ని వీడి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టేందుకు తెలంగాణ అటవీ శాఖలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా పనిచేస్తున్న యార్మల శ్రీనివాస్ గౌడ్ సిద్ధమయ్యారు. నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్) కోరుతూ సంబంధిత అధికారులకు దరఖాస్తు సమర్పించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పట్టభద్రుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రతతో పాటు విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యాలని ఆయన ప్రకటించారు.వీఆర్ఎస్ కోసం దరఖాస్తుప్రస్తుతం తెలంగాణ అటవీ శాఖలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా, ఎఫ్‌డీఓ ఆసిఫాబాద్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న యార్మల శ్రీనివాస్ గౌడ్.. ప్రభుత్వ ఉద్యోగానికి స్వచ్ఛందంగా విరమణ పొందాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం సెలవులో ఉన్న ఆయన 26-10-2026న స్వచ్ఛంద పదవీ విరమణ కోరుతూ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌కు దరఖాస్తు సమర్పించారు. వర్తించే ప్రభుత్వ సేవా నిబంధనల ప్రకారం తన వీఆర్ఎస్‌ను ఆమోదించాలని కోరారు. అయితే, ఈ దరఖాస్తుపై ప్రభుత్వ నిర్ణయం వెలువడాల్సి ఉంది.

పట్టభద్రుల సమస్యలే ప్రధాన ఎజెండా

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగనున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా కాకుండా, పట్టభద్రుల ప్రయోజనాలే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలన్నదే తన సంకల్పమని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో జాప్యం, నిరుద్యోగ సమస్య, అర్హతకు తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి అంశాలపై పోరాడతానని స్పష్టం చేశారు. విద్యావంతులైన యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించేలా కృషి చేయడమే తన ప్రాధాన్యత అని వెల్లడించారు.

ఉద్యోగుల హక్కులు.. భద్రతకు ప్రాధాన్యం

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత, హక్కుల పరిరక్షణ, పని పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలను సంబంధిత వేదికలపై బలంగా వినిపిస్తానని తెలిపారు. ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

విద్యావ్యవస్థలో మార్పులకు కృషి

ప్రస్తుత విద్యావ్యవస్థలో కాలానుగుణ మార్పులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ భద్రత అంశాలను సమన్వయం



చేస్తూ పట్టభద్రుల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే తన లక్ష్యమని వెల్లడించారు.

స్వతంత్ర అభ్యర్థిగా ప్రజాక్షేత్రంలోకి..

రాజకీయ పార్టీలకు అతీతంగా పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై పనిచేయాలనే ఉద్దేశంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయాలని శ్రీనివాస్ గౌడ్ నిర్ణయించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రభుత్వ ఉన్నత ఉద్యోగంలో కొనసాగుతున్న అధికారి వీఆర్ఎస్ కోరుతూ రాజకీయ రంగంలోకి రావడం ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఒకవైపు వీఆర్ఎస్ దరఖాస్తుపై ప్రభుత్వ ఆమోదం కోసం ఎదురుచూస్తుండగా, మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి ఆయన సన్నద్ధమవుతున్నారు. నిరుద్యోగ యువత, పట్టభద్రులు, ఉద్యోగుల సమస్యలను ప్రధాన అజెండాగా ప్రకటించిన శ్రీనివాస్ గౌడ్‌కు ఓటర్ల నుంచి ఎలాంటి స్పందన లభిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగం నుంచి ప్రజా జీవితంలోకి ఆయన చేపట్టనున్న ఈ కొత్త ప్రయాణం రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించిన దాత కుటుంబానికి ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు

అన్నప్రసాద వితరణకు రూ.12.12 లక్షల విలువైన సామగ్రి విరాళం







దేవరకొండ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అయ్యప్ప మాలధారణ ప్రారంభ మహోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నప్రసాద వితరణకు అవసరమైన స్టీల్ టేబుళ్లు, బెంచీలు, ప్రసాదం వడ్డించే స్టీల్ ట్రాలీలను రూ.12,12,111 విలువతో విరాళంగా అందించిన కీర్తిశేషులు గార్లపాటి వాచస్పతి జ్ఞాపకార్థం ఆయన తల్లిదండ్రులు గార్లపాటి ఎల్లయ్య, అరుణకుమారి దంపతులను ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సేవ కోసం ఇంతటి విలువైన సామగ్రిని అందించడం అభినందనీయమని, దాతల సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మాలధారణ ప్రారంభ మహోత్సవంతో ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, లోకసాని శ్రీధర్ రెడ్డి, వడ్త్యా దేవేందర్ నాయక్, నక్క వెంకటేష్, శిరందాసు కృష్ణయ్య, వాంకునావత్ బిక్కు నాయక్, కొండూరు పవన్ కుమార్, అంగిరేకుల నాగభూషణం, గడ్డం వెంకటయ్య, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బహదూర్ పేట మండల పరిషత్ పాఠశాల ఆకస్మికతనికి జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని బహుదూర్పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారం మంచిగా అందిస్తున్నారా గుడ్డు పెడుతున్నారా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. చదువుపై పిల్లలను చిన్నచిన్న ప్రశ్నలను అడిగి తెలియజేశారు. మెను ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి, ఎమ్మార్వో ఆంజనేయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి, మంత్రి ఉత్తమ్‌కు వినతి

- 2023 జూలై నుంచి పీఆర్‌సీ అమలు చేయాలని

విశ్రాంత ఉద్యోగుల విజ్ఞప్తి

- సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చిన

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ టౌన్ ,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

?ఉద్యోగులకు, పెన్షనర్లకు పీఆర్‌సీ ని వెంటనే ప్రకటించాలని, దానిని 2023 జూలై నుంచి వర్తించేలా తగిన ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోదాడ యూనిట్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ పట్టణంలోని కాకతీయ సేవా సమితి కళ్యాణ మండపంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.?సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలసి పెన్షనర్ల సమస్యలను వివరించారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సంపాదనలోనూ సేవా సంకల్పం.. అమీర్‌అలికి జాతీయ పురస్కారం!

- పదేళ్లుగా నిరుపేదలు, నిరాశ్రయులకు అండగా అమీర్‌అలి ఫౌండేషన్
- ప్రతిరోజూ సంపాదనలో రూ.100 సేవా కార్యక్రమాలకు కేటాయింపు
- రక్తదానం,అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణీతో మానవత్వానికి ప్రతీక
- ఈ నెల 15న గుంటూరులో జాతీయ స్థాయి సేవా పురస్కారం ప్రదానం







హాలియా,నవంబర్ 11(ప్రజా జ్యోతి):

సమాజ సేవే లక్ష్యంగా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ఆశయంగా గత పదేళ్లుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మిర్యాలగూడకు చెందిన అమీర్‌అలి ఫౌండేషన్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.అఖిల భారత ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్,కేబీఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా అందించే ప్రతిష్టాత్మక జాతీయ సేవా పురస్కారానికి అమీర్‌అలి ఫౌండేషన్ ఎంపికైంది.నిస్వార్థ సేవలకు లభించిన ఈ గుర్తింపుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అమీర్‌అలికి అభినందనలు తెలియజేస్తున్నారు.

రోజువారీ సంపాదనలోనూ సేవకు ప్రాధాన్యం

హౌస్ పెయింటర్‌గా వృత్తి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న అమీర్‌అలి తన రోజువారీ సంపాదనలో నుంచి ప్రతిరోజూ రూ.100ను సేవా కార్యక్రమాల కోసం కేటాయిస్తున్నారు. వ్యక్తిగత అవసరాలతో పాటు సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలు, నిరాశ్రయులు, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారు.పెద్ద మొత్తంలో డబ్బు ఉన్నప్పుడే సేవ చేయాలనే భావన తప్పని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే సంపాదనలోని కొద్దిపాటి మొత్తంతోనూ ఎంతోమందికి అండగా నిలవవచ్చని తన ఆచరణ ద్వారా నిరూపిస్తున్నారు.

నిరాశ్రయ వృద్ధులకు దుప్పట్లు,భోజనం

చలికాలంలో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో షట్టర్ల ముందు నిద్రిస్తూ చలికి ఇబ్బందులు పడుతున్న నిరాశ్రయ వృద్ధులను గుర్తించి వారికి దుప్పట్లు, భోజనం అందిస్తున్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని పేదలకు తనవంతు సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు.

రక్తదాన రంగంలోనూ విశేష సేవలు.

రక్తదాన రంగంలోనూ అమీర్‌అలి తనదైన ముద్ర వేస్తున్నారు. అత్యవసర సమయాల్లో స్వయంగా రక్తదానం చేయడంతోపాటు, రక్తదాత సుఖీభవ గ్రూప్ ద్వారా రక్తం, ప్లేట్‌లెట్స్ అవసరమైన వారికి సకాలంలో అందేలా కృషి చేస్తున్నారు.రక్తం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగుల కుటుంబాలకు రక్తదాతలను సమన్వయం చేసి సహాయం అందిస్తున్నారు. యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందిస్తూ స్వచ్ఛంద రక్తదాతలను ప్రోత్సహిస్తున్నారు.

జాతీయ స్థాయిలో సేవలకు గుర్తింపు



అమీర్‌అలి ఫౌండేషన్ పదేళ్లుగా కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు,పేదల పట్ల చూపుతున్న మానవత్వం, రక్తదాన రంగంలో చేస్తున్న కృషిని గుర్తించిన అఖిల భారత ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,చైర్మన్ కోడవటికంటి బాలరాజు ఆధ్వర్యంలో కేబీఆర్ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.

15న గుంటూరులో పురస్కార ప్రదానం

ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గుంటూరులోని ఏ.సి. కాలేజీలో నిర్వహించనున్న 8వ సమాజ సేవకుల ఆత్మీయ సమ్మేళనంలో అమీర్‌అలి ఫౌండేషన్‌కు ఈ ప్రతిష్టాత్మక సేవా పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు ఫౌండేషన్ సేవా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిగా నిలవనుంది.

ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవం

ఈ సందర్భంగా అమీర్‌అలి మాట్లాడుతూ,ఈ పురస్కారాన్ని కేవలం తన వ్యక్తిగత విజయంగా భావించడం లేదని, అమీర్‌అలి ఫౌండేషన్‌తో కలిసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్న ప్రతి మిత్రుడు,రక్తదాత, దాతకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు తమ సేవా కార్యక్రమాలకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలు, నిరాశ్రయులు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.శ్రమ నీ ఆయుధమైతే.. సేవే మన లక్ష్యం' అనే నినాదంతో ముందుకు సాగుతూ సమాజంలో మానవత్వం, సేవాభావం, పరస్పర సహకార స్ఫూర్తిని పెంపొందించడమే తమ ఫౌండేషన్ ప్రధాన ఆశయమని అమీర్‌అలి తెలిపారు.

రంగవల్లి ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసింది ఆమె మరణం పేద, పీడిత ప్రజలకు తీరని లోటు: ప్రభుత్వ విప్ వేముల వీరేశం

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)





నకిరేకల్: పీడీఎస్‌యూ మాజీ నాయకురాలు కామ్రేడ్ రంగవల్లి అక్క 27వ వర్ధంతి కార్యక్రమాన్ని నకిరేకల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని రంగవల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.పీడీఎస్‌యూ పూర్వ ఉద్యమ మిత్రుల ఆధ్వర్యంలో, చెరుకు సతీష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ, శాస్త్రీయ విద్యావిధానం అమలు కోసం రంగవల్లి నిరంతరం పోరాటం చేశారని, పేద, పీడిత ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో ఆమె చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు.మనువాద, హిందుత్వ భావజాలానికి వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీడీఎస్‌యూ జెండా పట్టుకుని అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారని గుర్తుచేశారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా ప్రజా ఉద్యమాలను నిర్మించి, హక్కుల సాధన కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.రంగవల్లి అక్క మరణం పేద, పీడిత ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, ఆమె త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వేముల వీరేశం పిలుపునిచ్చారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిత్తలూరులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖ ప్రారంబించిన చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



శాలిగౌరారం: గ్రామీణ ప్రాంత ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంకును వినియోగించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు, రైతులకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయడమేలక్ష్యమని పేర్కొన్నారు.రైతులకు అన్ని రకాల లోన్స్ తో పాటు,చిన్న తరహా వ్యాపారాలకు, నూతన వాహనాల కొనుగోలు కు,విదేశాల్లో చదువుకునే పిల్లలకు ఎడ్యుకేషన్ లోన్స్ తదితర లోన్స్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గిరగాని వెంకన్న,మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి,రీజనల్ మేనేజెర్ కె.శివ కుమార్,అడ్వాన్స్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి,సీనియర్ మేనేజర్ సిహెచ్ వెంకటేష్,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అలుగుబెల్లి అజయ్,క్యాషియర్ తాళ్లపల్లి రవికుమార్, జబ్బార్,1 వార్డు సభ్యురాలు పీర్నాయకం సునీత,పీర్నాయకం రమేష్,దాసరి దేవ చిత్తం,ఎర్ర రాజు, బ్యాంకు సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి సర్వేలో రవీంద్ర కుమార్ పేరే మార్మోగుతోంది!

2028 ఎన్నికల్లో దేవరకొండ గడ్డపై గులాబీ జెండా ఎగరడమే లక్ష్యం

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గెలుపుపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ధీమా

దేవరకొండ, నవంబర్ 11.(ప్రజా జ్యోతి) :

దేవరకొండ నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేరు మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. వివిధ సర్వేల్లో ఆయనకు ప్రజాదరణ, మద్దతు లభిస్తున్నట్లు బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలతో కొనసాగించిన అనుబంధం, స్థానిక సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చాయని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో 2028 అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుంచి రమావత్ రవీంద్ర కుమార్ మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారనే ఆశాభావాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. 2028 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతూ.. దేవరకొండ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి.



భైరవునిబండలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



శాలిగౌరారం: మండలంలోని భైరవునిబండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి స్థానిక సర్పంచ్ నరిగే యాదయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధరను పెంచిందని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,441 చొప్పున చెల్లించనున్నట్లు వెల్లడించారు.రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసి, తూర్పారబట్టి, తేమ శాతం 17 లోపు ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. టోకెన్ విధానంలో సీరియల్ క్రమాన్ని పాటించాలని కోరారు. ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నరిగే నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింత ధనుంజయ, ఉప సర్పంచ్ దండ శ్రీలత కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నరిగే శంబయ్య, ఏపీఎం శంకరయ్య, ఏపీవో జంగమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మోదుగు అండాలు, సీసీ యశోద, ఎస్ఆర్పీ శాంత, వీవోఏ శంకరయ్య, దేవస్థానం చైర్మన్ దండ యాదగిరిరెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

వెంకటేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు నవంబర్ 11(ప్రజా జ్యోతి)





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఒకటో వాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనుపాటి వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలమణి భాస్కర్, మాజీ కౌన్సిలర్ చింతల పాణి సునీత శ్రీనివాస్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ఎజాస్, దొనకొండ లాస్య కృష్ణ నాయకులు నరేందర్ సత్తయ్య కృష్ణ షాబుద్దీన్ బాబా యాదగిరి శేఖర్ భాను తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జిగా కె.వి.ఎస్. హరీష్ బాబు బాధ్యతల స్వీకరణ

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: సాధారణ బదిలీల్లో భాగంగా దేవరకొండ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె.వి.ఎస్. హరీష్ బాబు నకిరేకల్ జూనియర్ సివిల్ జడ్జిగా బదిలీపై వచ్చి, బుధవారం (11-11-2026) నకిరేకల్ న్యాయస్థానంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నకిరేకల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శంబయ్య, కార్యదర్శి మనోహర్‌తో పాటు పలువురు న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు, కోర్టు సిబ్బంది చినమల్లయ్య, సూపరింటెండెంట్ శైలజ, పవన్, పోలీసు సిబ్బంది నూతన జూనియర్ సివిల్ జడ్జికి ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి కె.వి.ఎస్. హరీష్ బాబు మాట్లాడుతూ, కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, సంబంధిత వర్గాల వారు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



ప్రమాదాల నివారణే లక్ష్యం గా... ఈదులగూడ వై జంక్షన్ వద్ద 100 ఫీట్ల సీసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

పట్టణ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా.. ప్రమాదాల నివారణే లక్ష్యంగా సిసి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ వై జంక్షన్ వద్ద 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రమాదాల నివారణకు అవసరమైన మౌలిక



సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈదులగూడ జంక్షన్ వద్ద 100 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణం నుంచి ప్రధాన రహదారిపైకి వెళ్లే వాహనదారులకు, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ , స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారతరత్న స్వతంత్ర సమర యోధులు మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

భువనగిరి,నవంబర్ 11(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణ ఏరియా ఆసుపత్రి లొ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్థానిక ఏరియా హాస్పిటల్ దగ్గర ఘనంగా నివాళులు అర్పించి,బెడ్లు మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండిఅవైస్ చిస్తీ మాట్లాడుతూ మొట్ట మొదటి స్వతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశం కోసం స్వతంత్ర ఉద్య మంలో పోరాడి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నా యని ఆయన దేశానికి చేసిన సేవలు ఎంతో గర్వకారణమని అలాగే ఆయన మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రిగా దేశానికి ఎన్నో సేవలు అందించడం జరిగిందని 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా కొన సాగారని అలాగే మహాత్మా గాంధీ తో కలిసి హిందూ ముస్లింల ఐక్యత కోసం కృషి చేశారని 1923లో కేవలం 35 ఏళ్ల వయసులోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై రికార్డు సృష్టించారు



బాలికల విద్య పేదలకు గ్రామీణ ప్రజలకు బాలికలకు నాణ్యమైన విద్య అందాలని ఆకాంక్షించారు ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరం నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఎం డి మజాహర్ నాయకులు ఎండి షరీఫ్



మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి బురహాన్ సుమయ్య తబస్సుశీ షఫీక్ అహ్మద్ ఎండి లైక్ అహ్మద్ షేక్ తాహెరా బబ్లు బొంత నర్సింగ్ ఎండీ సుజాయత్ అలీ కౌసర్ షాది ఖానా చైర్మన్ ఎండి ఎజాజ్ ఎండి అఖిల్ ఎండీ జలీల్ ఎండి సమీర్ ఎండి మసూద్ ఎండి ఇంతియాజ్ ఎండి హఫీస్ ఎండి అఫ్రోజ్ అండి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యకాలను కాల్చవద్దు.. భూసారాన్ని కాపాడండి

- పంట అవశేషాలను నేలలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది

- మండల వ్యవసాయాధికారి జానీమియా

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ : నోముల,వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలే కొయ్యకాలు, గడ్డి, ఇతర పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్ని భూసారాన్ని పరిరక్షించాలని మండల వ్యవసాయాధికారి మహమ్మద్ జానీమియా రైతులకు సూచించారు. బుధవారం నోముల గ్రామంలో రైతులకు పంట అవశేషాల నిర్వహణపై అవగాహన కల్పించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని విలువైన పోషక పదార్థాలు నశించడమే కాకుండా, వాయు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.కంబైన్ హార్వెస్టర్ల ద్వారా వరి కోతలు నిర్వహించే సమయంలో డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరి కాండాలను నేల మట్టానికి సుమారు 10 నుంచి 15 సెంటీమీటర్ల ఎత్తులో కోత కోయాలని, పొలంలోని నేల ఎత్తుపల్లాలను గమనిస్తూ కోతలు నిర్వహించాలని తెలిపారు. దీనివల్ల పొలంలో మిగిలే గడ్డి, కొయ్యకాల పరిమాణం తగ్గి తదుపరి పంట సాగుకు భూమిని సిద్ధం చేసుకోవడం సులభమవుతుందన్నారు.వరి



కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను స్ట్రా మల్చర్, రోటావేటర్ వంటి వ్యవసాయ యంత్రాల సహాయంతో చిన్న ముక్కలుగా చేసి నేలలో కలియదున్నాలని సూచించారు. అవి క్రమంగా కుళ్లి సేంద్రియ పదార్థాలుగా మారి నేల సారాన్ని పెంపొందిస్తాయని వివరించారు. పంట అవశేషాలను నేలలో కలపడం వల్ల సేంద్రియ కర్బనం పెరగడంతో పాటు నేల నిర్మాణం, నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగుపడతాయని, మిత్ర సూక్ష్మజీవుల కార్యకలాపాలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా పంట అవశేషాల్లోని పోషకాలు తిరిగి భూమికి చేరి, దీర్ఘకాలంలో నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం పర్యావరణానికి హానికరమని,



సంబంధిత ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధ్యులపై జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులందరూ పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలిపి పర్యావరణ పరిరక్షణకు, స్థిరమైన వ్యవసాయానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎ. లింగయ్యతో పాటు రైతులు ఎల్మకంటి వెంకటేశ్వర్లు, టేకుల వీరయ్య, యానాల ఇంద్రారెడ్డి, నాగెల్లి సైదులు, భూపతి శ్రీను, ఎల్లయ్య, ఎరుకల బిక్షమయ్య, నాగ సింహాద్రి, చెవుగోని వెంకన్న, చెవుగోని రమేష్, భారతమ్మ, ఎల్లమ్మకంటి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై పోరాటాలకు, నల్లగొండ మహాసభలు దిక్సూచి కావాలి!

- నవంబర్ 15న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయండి

- రైతులు,వ్యవసాయ కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

హాలియా,నవంబర్ 11(ప్రజా జ్యోతి):

దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం,రైతుల హక్కుల సాధన కోసం నిర్వహించే పోరాటాలకు నల్లగొండలో జరగనున్న అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ అఖిల భారత జాతీయ మహాసభలు దిశానిర్దేశం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆకాంక్షించారు.ఈ నెల 15న నల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రైతులు,వ్యవసాయ కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హాలియా పట్టణంలోని సుందరయ్య పవన్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతోందని,రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పించడంతో పాటు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.రైతులపై పెరుగుతున్న రుణభారాన్ని తగ్గించేందుకు రుణ విమోచన చర్యలు చేపట్టాలని, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు,నాణ్యమైన విత్తనాలు,విద్యుత్,సాగునీటిని సకాలంలో అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాలను కోరారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి తగిన పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందన్నారు.వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని వీరారెడ్డి పిలుపునిచ్చారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు,వ్యవసాయ రంగ పరిరక్షణకు ప్రజా ఉద్యమాలను



మరింత బలోపేతం చేయాలని అన్నారు.రైతులు,వ్యవసాయ కార్మికులు,ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో ఏఐకేఎస్ 36వ అఖిల భారత జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘాల ప్రతినిధులు, నాయకులు హాజరుకానున్నారని చెప్పారు.రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, రైతుల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై ఈ మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు వివరించారు.నవంబర్ 15న నిర్వహించనున్న బహిరంగ సభ రైతాంగ ఐక్యతను చాటడంతో పాటు, దేశవ్యాప్తంగా రైతుల హక్కుల కోసం సాగించే పోరాటాలకు మరింత బలాన్ని చేకూర్చే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.కాబట్టి రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్,సీపీఎం అనుముల మండల కమిటీ సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం.. కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ గ్రామ సమీపంలోని 365వ జాతీయ రహదారిపై తృటిలో పెను ప్రమాదం తప్పింది. తాటికల్లు నుంచి తమ స్వగ్రామమైన తాళంచర్లకు కారులో కుటుంబ సభ్యులతో కలిసి తిరుగు ప్రయాణమవుతున్న సమయంలో, వేగంగా వచ్చిన ఇసుక ట్రిప్పర్ కారును ఢీకొట్టింది. అయితే ట్రిప్పర్ అక్కడికక్కడే ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధికి ప్రోత్సాహం

- గొల్లపల్లిలో సీఎస్సీ ఇంటర్నెట్ షాప్ ప్రారంభించిన

- ఎమ్మెల్యే బాలు నాయక్ నసర్లపల్లి గేటు వద్ద నూతన టీ స్టాల్ ప్రారంభం

నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ గోరటి మహేష్ ఏర్పాటు చేసిన నూతన కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) ఇంటర్నెట్ షాప్‌ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు, ఆన్‌లైన్ దరఖాస్తులు, ఆధార్ సేవలు, వివిధ ధ్రువపత్రాలు అందించడంలో సీఎస్సీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని వ్యాపార రంగంలో రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మహేష్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం నసర్లపల్లి గేటు వద్ద బొడ్డుపల్లి జంగయ్య ఏర్పాటు చేసిన నూతన టీ స్టాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి,



నిర్వాహకుడికి శుభాకాంక్షలు తెలిపారు. చిన్న వ్యాపారాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటావత్ హరి నాయక్‌తో పాటు కొండూరు పవన్ కుమార్, అనంతుల శ్రీను గౌడ్,



మాస భాస్కర్, కేతావత్ శ్రీను, గౌని జంగయ్య, ఉప్పు శ్రీశైలం, రాతకొండ ప్రసాద్, పంబాలి మాలతీ వెంకటయ్య, దాసరి రాజు, పల్లా శ్రీనివాస్ రెడ్డి, చిట్టిపల్లి రాములు, పల్లా వెంకటయ్య, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, చీకొండ సాయిరాం, గౌస్ పాషా, ఇబ్రహీం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాము ప్రారంభం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య







ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో 2500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన గోదామును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. ప్రజాపాలన ప్రభుత్వంలో రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు.2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన ఈ గోదాము రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి, పంటను వర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఈ గోదాము ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మదర్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, తాసిల్దార్ ఆంజనేయులు, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, జూకంటి సంపత్, పిఎసిఎస్ డైరెక్టర్లు వట్టిపల్లి శ్రీనివాస్, చాడ రాజు, మోహన్ రెడ్డి, గుండ్ల గూడెం సర్పంచ్ ఎసిరెడ్డి మంజుల, పిక్క శ్రీనివాస్, గాజుల దశరథ, ప్రకాష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కార్యదర్శి పద్మజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక పురోగతి 'ఎక్మో '

- ఏక్మో సపోర్టుతో యశోద హాస్పిటల్స్ లో

- విజయవంతంగా లంగ్స్ మార్పిడి - ఆక్సిజన్ పై ఆధారపడే స్థితి నుండి రోగికి సరికొత్త జీవితం

- డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్



మిర్యాలగూడ,నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

వైద్యరంగ చరిత్రలో విప్లవాత్మక పురోగతికి నిదర్శనం 'ఎక్మో' వైద్య విధానమని, ఏక్మో సపోర్టుతోబైలేటరల్ లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్ విజయ వంతంగా చేసిఆక్సిజన్ పై ఆధారపడే స్థితి నుండి రోగికి సరికొత్త జీవితం అందించామని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వేషనల్ పల్మో నాలజిస్ట్ , స్లీప్ మెడిసిన్ నిపుణులు డాక్టర్‌విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఊపిరితిత్తుల మార్పిడికి అత్యాధునిక సపోర్ట్ శ్వాసకోశ వైఫల్యం చివరిదశలో ఉన్న పేషేంట్లకు చికిత్స అందించడంలో వైద్యరంగం సాధించిన అతి ముఖ్యమైనపురోగతులలో ఎక్స్ ట్రాకార్పో రియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎక్మో) ఒకటిఅన్నారు. ఈ అత్యాధునిక లైఫ్-సపోర్ట్ టెక్నిక్ తో పేషేంట్ రక్తాన్ని శరీరా నికి బయట ఉన్న ఒక ప్రత్యేకమైనమెంబ్రేన్ ఆక్సిజనేటర్ అనేమిషన్ ద్వారా పంపుతారని,ఈ మిషన్ రక్తంలో ఆక్సిజన్ ను కలిపి కార్బన్ డయాక్సైడ్ ను తొలగిస్తుందన్నారు.ఇది తాత్కాలికంగా ఊపిరితిత్తులు చేసే పనిని అలాగే కొన్నిసార్లు గుండె చేసే పని కూడా చేస్తుందన్నారు.తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న పేషేంట్లకు సాధారణ వెంటిలేటర్లు, ఇతర వైద్య సేవలు సరిపోనప్పుడుఎక్మో ప్రాణదాతగా నిలుస్తుందన్నారు. ఊపిరితిత్తుల మార్పిడిప్రక్రియలో ఎక్మో ఉపయోగాలు చాలా ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల మార్పిడి కి లైఫ్ సపోర్ట్ సరైన డోనర్ (దాత) నుండిఊపిరితిత్తులు దొరికేవరకు, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషేంట్లు కోలుకోవడానికి వారికి ఏ విధమైన చికిత్స అవసరమో అని వైద్య బృందం అంచనా వేసి సమయంలో ఎక్మో తాత్కాలిక సపోర్ట్ ఇస్తుందన్నారు.ఏక్మో అనేది ఊపిరితిత్తుల వ్యాధిని శాశ్వతంగా నయం చేసే చికిత్స కాకపోయినా,ఇది ఒక అదునాతన సపోర్ట్ సిస్టమ్ మాత్రమేనని, అత్యంత క్లిష్ట సమయాల్లో రోగి ప్రాణాలను నిలబెట్టి, సరైన రోగులలో ఊపిరితిత్తుల మార్పిడి సర్జరీని సాధ్యం చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు.చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధితో ఉన్న పేషేంట్లకు విజయవంతంగా చికిత్స చేయాలంటే కేవలం సర్జరీ నైపుణ్యం మాత్రమే సరిపోదు అని మార్పిడి అవసరమైన పేషేంట్లను ముందుగానే గుర్తించడం, సరైన సమయానికి రిఫర్ చేయడం, అత్యాధునిక క్రిటికల్ కేర్ సౌకర్యాలు, ఏక్మో నైపుణ్యం, అనుభవజ్ఞులైన ట్రాన్స్ప్లాంట్ సర్జన్లు, పల్మోనాలజిస్టులు, అనస్థీషియాలజిస్టులు, రిహాబిలిటేషన్ నిపుణులు మార్పిడి తర్వాత సంరక్షణ చూసుకునే అంకితభావం గల వైద్య బృందం అవసరమని, ఇలాంటి చికిత్సలకు మెరుగైన వైద్య సేవలకు సోమాజిగూడ యశోద హాస్పిటల్ లోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ టి. రాంప్రకాష్ పాల్గొన్నారు.

ఎల్‌నినో కరువు వేళ..

కబ్జాకు గురైన చేతిపంపులపై అధికారుల దృష్టి పడేనా?

- నాలుగేళ్లుగా నిరుపయోగంగా తాగునీటి వనరు.. ప్రజావాణి ఫిర్యాదుతో కదిలిన అధికార యంత్రాంగం

కబ్జాకు గురైన చేతిపంపును తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తుల డిమాండ్





నల్లగొండ నవంబర్ 11, (ప్రజా జ్యోతి ప్రతినిధి)

చింతపల్లి. : ఎల్‌నినో ప్రభావంతో రానున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అయితే చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామంలో ప్రజలకు ఉపయోగపడాల్సిన చేతిపంపు కబ్జాకు గురై నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పరిష్కారం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది.గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో ఉన్న చేతిపంపును సమీపంలో ఇల్లు నిర్మించుకున్న వ్యక్తి ఆక్రమించి, రాత్రికి రాత్రే బోరు పంపును తొలగించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే చేతిపంపు ద్వారా తమ తల్లిదండ్రులు, తాతముత్తాతల కాలం నుంచి గ్రామ ప్రజలు తాగునీటితో పాటు నిత్యావసరాలకు నీటిని వినియోగించుకునేవారని పేర్కొంటున్నారు.ఈ విషయంపై గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో, ఎంపీవోలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ప్రశ్నించిన వారిపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకురావడంతో పాటు గ్రామసభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన వారిపై దాడులకు పాల్పడినట్లు కూడా ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో మండల అధికార యంత్రాంగం స్పందించింది. కలెక్టర్ ఆదేశాల మేరకు చింతపల్లి ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారులు పోలేపల్లి రాంనగర్ గ్రామాన్ని సందర్శించి, గతంలో చేతిపంపు, మిషన్ భగీరథ నల్లా ట్యాప్ ఉన్నట్లు చెబుతున్న స్థలాన్ని పరిశీలించారు.

డీపీవో, జిల్లా అధికారుల దృష్టికి సమస్య

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై, ఆక్రమణలకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను తొలగించి, గతంలో ఉన్న చేతిపంపును పునరుద్ధరించడంతో పాటు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ను తిరిగి ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల స్పందన ఇదీ..

ఈ విషయంపై ఎంపీడీవోను ఫోన్‌లో సంప్రదించగా, ప్రస్తుతం ఆ ప్రదేశంలో ఎలాంటి చేతిపంపు లేదని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో గతంలో చేతిపంపు ఉన్నట్లు అధికారిక రికార్డుల్లో నమోదైందా? లేదా? అనే అంశంతో పాటు వాస్తవ పరిస్థితులపై పూర్తి వివరాలు సేకరించాల్సి ఉందని వివరించారు.

గ్రామస్తుల ప్రశ్న ఒక్కటే..

తరతరాలుగా ప్రజలకు తాగునీరు అందించిన చేతిపంపు కనిపించకుండా పోవడానికి కారణం ఏమిటి? ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు జరిగితే సంబంధిత అధికారులు ఇన్నాళ్లూ ఎందుకు స్పందించలేదు? రానున్న ఎల్‌నినో కరువు పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కబ్జాకు గురైన చేతిపంపును అధికారులు తిరిగి పునరుద్ధరిస్తారా? అనేది ఇప్పుడు గ్రామస్తుల్లో నెలకొన్న ప్రశ్న.కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంతో పాటు గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

లక్ష్మీ నర్సమ్మ కుటుంబానికి పరామర్శ

ఆలేరు నవంబర్ 11(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన గుడ్ల శంకర్ మాతృమూర్తి బొట్ల లక్ష్మీ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మాజీ డైరెక్టర్ అంజిరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదం అందజేత

ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ ప్రసాదం బుధవారం డాక్టర్ వంగపల్లి అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వారి వెంబడి మల్లేష్ కర్ణాకర్ ఉన్నారు.



నిరుద్యోగ యువతకు సువర్ణవకాశం ఉచిత శిక్షణ శాశ్వత ఉపాధి శిక్షణ పొందండి

ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

స్వామి రామానంద రూరల్ ఇన్స్టిట్యూట్ బోధన్ పోచంపల్లి దగ్గర జలాల్పూర్ ఉచిత ట్రైనింగ్ శిక్షణ తరగతులు జరుగుతున్నావని నిర్వాహకురాలు సంధ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం ఉన్నదని ఉచిత శిక్షణ శాశ్వత ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. శిక్షలతో పాటు ఉచ్చుత హాస్టల్ భోజన వసతి కూడా కలదు అన్నారు. ఆసక్తిగల వారు 939805 0153, 766100 5187 నెంబర్లకు ఫోన్ చేయగలరు. అడ్మిషన్ తేదీ నవంబర్ 2వ తేదీ నుండి ప్రారంభం అయినది. ఇంట్రెస్ట్ కలిగిన విద్యార్థులు తమ ఒరిజినల్ జిరాక్స్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు ఫోటోలతో సంస్థలో హాజరుకావాలని తెలిపారు

అపజయాలే విజయానికి తొలి మెట్లు

- విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన మోటివేషనల్ స్పీకర్ రాజశేఖర్

- ఆత్మవిశ్వాసంతోనే ఉజ్వల భవిష్యత్తు

- మోటివేషనల్ స్పీకర్ చారుగుండ్ల రాజశేఖర్

కోదాడ టౌన్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కోదాడ మండలంలోని బిఖ్యా తండా పీఎం శ్రీ ప్రాథమిక కోన్నత పాఠశాలలో బుధవారం ప్రత్యేక స్ఫూర్తిదాయక సదస్సు నిర్వహించారు. మోటివేషనల్ స్పీకర్





చారుగుండ్ల రాజశేఖర్ విచ్చేసి విద్యార్థులకు భవిష్యత్ బాటలపై మార్గదర్శనం చేశారు.జీవితంలో ఎదురయ్యే అపజయాలను చూసి భయపడకుండా, వాటిని విజ యానికి సోపానాలుగా మార్చు కోవాలని ఆయన సూచించారు. ఏకాగ్రత, పట్టుదల, జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రాజశేఖర్, ఉపాధ్యాయుడు కృష్ణ మరియు సిబ్బంది పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మిర్యాలగూడ లో జరగబోయే సదర్ ఉత్స వం ను విజయవంతం చేయాలి

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్

మిర్యాలగూడ, నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

మిర్యాలగూడలో త్వరలో జరగబోయే సదర్ ఉత్సవాన్ని జయప్రదం చేసేందుకు యాదవ సోదరులంతా కలిసి రావాలని రాష్ట్ర క మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం లోని యాదవసంఘం భవన్ లో సదర్ సమ్మే ళనం పై యాదవ సంఘం నాయకులతో చర్చించారు. సదర సమ్మేళనాన్ని జయప్రదం చేయాలనీ, పెద్దఎత్తున యాదవ సోదరులు హాజరు కావాలని,అంజలి యాదవ్ కోరారు. అనంతరం సదర్ ఉత్సవ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేసారు. ఈ సమావేశంలో యాదవ్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు చింతల చెరువు లింగయ్య యాదవ్, గౌరవ సలహా దారు గుండె బోయిన నాగేశ్వర్రావు యాదవ్, చేగొండి మురళీ యాదవ్, సురేష్ యాదవ్, అంజి యాదవ్, బోర మారయ్య యాదవ్, మట్టపల్లి సైదులు యాదవ్,, చిమట ఎరయ్య యాదవ్, జవ్వాజి సత్య న్నారాయణ యాదవ్, చిలకల మురళి, ఉగ్గిది జానయ్య యాదవ్, కేపీ రాజు, జంగిలి గోపాలకృష్ణ, పట్టెం రామచంద్రయ్య యాదవ్, దొండ సురేష్, రాజు, జడ మధు, కుర్ర సాయి,ఊరిబండి శ్రీనివాస్, మండల రామ్మూర్తి, జీడయ్య యాదవ్, కానసాని సోమయ్య, ముక్క వెంకన్న యాదవ్, పేర్ల లింగయ్య, శ్రీనివాస్, కుమార్ యాదవ్ సోదరులు పెద్దఎతున్న పాల్గొన్నారు.



ప్రజా సమస్య పరిష్కారం కోసం పట్టుబట్టిన బీఆర్ఎస్ యువ నాయకుడు హరిదాస్

ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సమస్యకు పరిష్కారం.. కాసారంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభం

దేవరకొండ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తే ఫలితం ఉంటుందని బీఆర్ఎస్ యువ నాయకుడు ముదిగొండ హరిదాస్ నిరూపించారు. ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లిన కాసారం గ్రామ బీటీ రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తాజాగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వే2న్యూస్ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు ముదిగొండ హరిదాస్ కాసారం గ్రామ రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైనప్పటికీ, రెండేళ్ల క్రితం కేవలం కంకర వేసి పనులు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దుమ్ము, గుంతలు, కంకర రాళ్లతో వాహనదారులు, గ్రామస్తులు పడుతున్న అవస్థలను తెలియజేస్తూ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బాలు నాయక్ రోడ్డు పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు తాజాగా కాంట్రాక్టర్ బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు.ప్రజల సమస్యను గుర్తించి ప్రజాప్రతినిధుల దృష్టికి



తీసుకెళ్లడమే కాకుండా, పరిష్కారం లభించే వరకు పట్టువదలకుండా కృషి చేసిన ముదిగొండ హరిదాస్‌ను గ్రామస్తులు, పలువురు



అభినందిస్తున్నారు. రోడ్డు పనుల ప్రారంభానికి సహకరించి ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే బాలు నాయక్‌కు హరిదాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆమెకు ఉన్న స్పృహ.. మనకేది?

చింతలపాలెం, నవంబర్ 11 (ప్రజా జ్యోతి) :

రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేస్తూ సామాజిక స్పృహను విస్మరిస్తున్న పౌరులకు ఓ మతిస్థిమితం లేని మహిళ చీపురు పట్టుకుని సామాజిక బాధ్యతను గుర్తుచేస్తోంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్తను ఎవరూ చెప్పకుండానే ఆమె ఊడ్చి శుభ్రం చేస్తోంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నప్పటికీ, కొందరు రోడ్లపైనే చెత్త వేస్తున్నారు. మతిస్థిమితం సరిగా లేకపోయినా ఆ మహిళ చేస్తున్న పని పలువురిని ఆలోచింపజేస్తోంది. పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ దృశ్యం గుర్తుచేస్తోంది.



గీత కార్మిక కుటుంబాలకు అండగా ఆర్థిక సహాయం..

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ఆత్మకూరు ఎం నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

గీత (గౌడ) పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.అతికం భారతమ్మ,పాండరి గౌడ్‌ల స్మారకార్థం వారి కుమారులు, ఖానా ఫౌండర్ డాక్టర్ అతికం శ్రీనివాస్, డాక్టర్ అతికం గిరి ఆర్థిక సహకారంతో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన గీత (గౌడ) పేద మహిళలకు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు గౌడ్, ఖానా ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ అతికం శ్రీనివాస్, నాతి గణేష్‌లు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం గుండాల మండలం అంబాల గ్రామానికి చెందిన బీసు యాదగిరి గౌడ్, వలిగొండ మండలం ఏడుముట్లబావి గ్రామానికి



చెందిన మాద శ్రీరాములు గౌడ్ అనే గీత కార్మికులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నరసయ్య గౌడ్, పాల సంఘం చైర్మన్, గౌడ సంఘం ఉపాధ్యక్షుడు నాతి రాజు గౌడ్, కేజీకేఎస్ జిల్లా నాయకులు పరకాల అంజయ్య, రంగ సత్యనారాయణ, ఆత్మకూరు, వలిగొండ మండలాల సంఘం ప్రధాన కార్యదర్శులు గుండెగాని ఐలయ్య, పల్సం స్వామి, వార్డు సభ్యుడు బూడిద శేఖర్, గౌడ సంఘం కోశాధికారి బొడిగె వెంకన్న, డైరెక్టర్లు నాతి బాలరాజు, బూడిద రాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయం

- సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ సప్న రాథోడ్



ఆలేరు నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

పుట్టినరోజు వేడుకలను కేవలం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య జరుపుకోవడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని ఆలేరు సిహెచ్సి సూపర్డెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాకలో నమస్తే తెలంగాణ విలేకరి దూడల సాగర్ అంబికా దంపతుల కూతురు గ్రీష్మ పుట్టినరోజు సందర్భంగా మెడిసిటి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా స్థానిక సర్పంచ్ బేదరబోయిన బోయిన యాకమ్మ వెంకటేష్ తో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకృష్ణ, లషిత, సాదిక, రేవతి, మార్కెటింగ్ మేనేజర్ కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాదె సోమిరెడ్డి, వార్డు సభ్యులు బొంకూరి మల్లయ్య, మల్గ సత్తయ్య, చిరబోయిన రమేష్, నాయకులు మామిడాల అశోక్, కుమ్మరిండ్ల బాల నరసయ్య, బైరి విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సర్పంచ్ శ్యాంసుందర్ జన్మదిన వేడుకలు

మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహణ

చిట్యాల నవంబర్ 11 ప్రజా జ్యోతి :

చిట్యాల మండలం అరేగూడెం గ్రామంలో సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ జన్మదినం సందర్భంగా మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. బాచుపల్లి మమతా హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్య బృందం గ్రామస్తులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు ఇచ్చింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యంపైనా దృష్టి పెడతానని చెప్పారు. శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. అనంతరము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచమల్ల మహేష్, సప్పిడి అనిత, అశోక్, గ్రామ పెద్దలు ఆరూరి రాములు, సిందే ఆంజనేయులు, మోటే మల్లయ్య, పోకిరి వినయ్ కుమార్, గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విధుల్లో నిర్లక్ష్యం గా ఉంటే చర్యలు తప్పవు

- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్

- మిర్యాలగూడ రేషన్ బియ్యం గోదాం ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ, నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

విధుల్లో బాధ్యతగా లేకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. బుధవారం సివిల్ సప్లైజిల్లా మేనేజర్ రాంపతి నాయక్ తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బియ్యం సరఫరాలో తూకం తక్కువగా వస్తుందని, నాణ్యత ఉండటం లేదంటూ డీలర్లు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీ చేపట్టినట్లు వారు వెల్లడించారు. అనంతరం గోదాం ఇంచార్జ్, రేషన్ డీలర్లు, హమాలీ వర్కర్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీలర్ల నుండి వస్తున్నా ఆరోపణలపై వివరాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రూట్ల వారీగా బియ్యం సరఫరా జరిగే గ్రామాల డీలర్లకు ముందస్తుగా సమాచారం ఇచ్చి దిగుమతి చేసుకునేలా చూడాలన్నారు. లేదా డీలర్లకు ముందుగా సమాచారం ఇచ్చినట్లయితే వారే గోదాం వద్దకు వచ్చి రేషన్ బియ్యం ని సక్రమ తూకాలతో తీసుకువెళ్లే అవకాశం కల్పించాలన్నారు. రేషన్ షాపులో కేటాయించిన మేరకు బియ్యాన్ని సరైన కాంటా లు వేయడంతో పాటు, స్వీపర్లతో బియ్యాన్ని నాణ్యంగా బాగు చేయించి డీలర్లకు సరఫరా చేయాలని ఆదేశించారు. డీలర్ల సమస్యలను బాధ్యతగా ఆలకించడంతోపాటు, సరైన సమాధానం చెప్పాలని గోదాం ఇన్చార్జ్ వెంకటేష్ ను ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా అవకతవకలకు పాల్పడినా, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ సైదులు, రేషన్ డీలర్ల



సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, హైమద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

నెల రోజులైనా కొనుగోలు చేయారా?

చిట్యాల నవంబర్ 11 ప్రజాజ్యోతి

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు ఆందోళనకు దిగారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు వద్ద కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు.వరి కోతలు కోసి ధాన్యాన్ని కల్లాల్లో పోసి నెల రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ధాన్యం కల్లాల్లోనే ఉండటంతో వర్షాలకు తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ప్రైవేట్ వ్యాపారులు మంచి ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నా, వారికి అమ్ముకునే అవకాశం లేకుండా చేస్తున్నారని రైతులు ఆరోపించారు.ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదు.. ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి లేదు.. దీంతో తాము ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించే వరకు రైతు వేదికను తెరవకూడదంటూ తాళం వేశారు. అనంతరం ధాన్యం కల్లాల్లోనే కూర్చొని నిరసన తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.



కాలంలో వడ్లు.. రైతులకు కన్నీళ్లు...

నూతనకల్. నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

నూతనకల్ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని పోసి దాదాపు 10 రోజులుగా పడిగాపులు కాస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వలన రైతులు పూర్తిగా మోసపోయారని అన్నారు ఒకపక్క అకాల వర్షాలు మరోపక్క ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వాటిల్లుతుంద ని తెలిపారు ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి, కొనుగోళ్లు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు

నూతనకల్. నవంబర్ 11 (ప్రజాజ్యోతి):



మండల కేంద్రంతో పాటు మండల పరిధి లోని ఎడవెల్లి ఎర్ర పహాడ్ గ్రామాలలో గ్రామాలలో వివో ఏ బిల్డింగులను బుధవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి లో శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గాదుదుల లింగరాజు యాదవ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ మరు ప్రసాద్ రావు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉప్పుల వీర్ యాదవ్ గోవర్ధన్ సురేందర్ భయ్యా గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో భద్రతకు బీటలు..

వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం!

- నిడమనూరు ఘటన మరువకముందే పెద్దవూర గురుకులంలో మరో ఘటన

- ముగ్గురు మైనర్ విద్యార్థులపై అపరిచితుల దాడి.. పాఠశాల ఆవరణలోనే ఘటన

- భద్రతా సిబ్బంది, అధికారుల పర్యవేక్షణ ఏదంటూ ప్రశ్నలు

నిడమనూరు, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):

నల్లగొండ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. నిడమనూరు గురుకులంలో బాలికల పట్ల పారిశుద్ధ్య కార్మికుడి అసభ్య ప్రవర్తన ఘటన మరువకముందే, పెద్దవూర గురుకుల పాఠశాలలో ముగ్గురు మైనర్ విద్యార్థులపై అపరిచిత వ్యక్తులు దాడికి పాల్పడినట్లు వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది.పెద్దవూర గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు మైనర్ విద్యార్థులను కొందరు అపరిచిత వ్యక్తులు అడ్డగించి, బలవంతంగా నేలపై కూర్చోబెట్టి పిడిగుద్దులతో దాడి చేసినట్లు సమాచారం. దాడితో భయాందోళనకు గురైన విద్యార్థులు కేకలు వేయడంతో వారి అరుపులు విన్న తోటి విద్యార్థులు అక్కడికి చేరుకునేలోపే నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల ఆవరణలోనే ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం భద్రతా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది.విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పూర్తి రక్షణ కల్పించాల్సిన గురుకులాల్లో వరుస ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలల్లో భద్రతా సిబ్బంది కొరత, బయటి వ్యక్తుల రాకపోకలపై సరైన నిఘా లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు పాఠశాల



ఆవరణలోకి అపరిచిత వ్యక్తులు ఎలా ప్రవేశించారు? విద్యార్థుల భద్రతను పర్యవేక్షించాల్సిన సిబ్బంది ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.నిడమనూరు, పెద్దవూర గురుకులాల్లో వరుసగా వెలుగుచూస్తున్న ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎంతో నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ గురుకులాలకు పంపిస్తుంటే, అక్కడే వారికి భద్రత లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల రక్షణ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.పెద్దవూర ఘటనపై జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, పోలీసులు సమగ్ర



విచారణ చేపట్టి దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు, సందర్శకుల రాకపోకలను నమోదు చేసే విధానం అమలు చేయాలని, నిరంతర పర్యవేక్షణకు తగినంత భద్రతా సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు. విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలెక్టర్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పవిత్ర కార్తీకం లో... దీక్ష స్వాములకు అన్నదానం చేయడం మహాభాగ్యం

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ - అయ్యప్ప స్వామి ఆలయంలో 41 రోజుల పాటు 'ఉచిత అన్నప్రసాద

' వితరణ ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ దంపతులు



మిర్యాలగూడ, నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

పవిత్ర కార్తీకమాసంలో అత్యంత నియమనిష్టలతో మండల దీక్షలు చేపట్టిన దీక్షాధారణ స్వాములకు 40 ఒక రోజులపాటు అన్నప్రసాద వితరణ చేపట్టడం మహాభాగ్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని, ప్రతి యేటా ఆనవాయితీగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ' మహా అన్నప్రసాద వితరణ' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సతీమణి మాధవి దంపతులు కలిసి ప్రారంభించారు.ముందుగా ఆలయంలో స్వామివారికి సాంప్రదాయ



రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం స్వయంగా అయ్యప్ప,ఆంజనేయ, శివ, భవాని మాల ధారణ దీక్షా స్వాములకు అన్నప్రసాదాలను వడ్డించి, వారితో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. 41 రోజులపాటు కొనసాగునున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు దాదాపు 3 వేల మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కార్తీకమాసంలో దీక్షలు చేపట్టిన స్వాములకు సేవ చేయడం ఎంతో పవిత్రమైన కార్యమని, భక్తి, సేవాభావంతో బి ఎల్ అర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న ఈ అన్నప్రసాద వితరణ



కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా 41 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.దీక్షలో ఉన్న స్వాములందరూ ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వాములై స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.రమణారెడ్డి , మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ , వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల ఘర్షణలపై అధికారుల కొరడా..

భద్రతకు పటిష్ట చర్యలు!

- పెద్దవూర గిరిజన గురుకులాన్ని సందర్శించిన జిల్లా ఉన్నతాధికారులు
- విద్యార్థులకు కౌన్సెలింగ్.. తల్లిదండ్రులతో మాట్లాడిన అధికారులు
- రాత్రి విధుల్లో ఇద్దరు ఉపాధ్యాయులు, వాచ్‌మెన్ తప్పనిసరి
- విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేయాలని ప్రిన్సిపల్‌కు ఆదేశం

నిడమనూరు, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):

పెద్దవూర గిరిజన గురుకుల పాఠశాలలో అర్ధరాత్రి విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఘర్షణకు దిగిన ఘటనపై జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు గురుకుల పాఠశాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.జిల్లా సమన్వయ అధికారి శ్రీనివాస్ రాయ్, తహసీల్దార్ ఖాసిం నాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాఠశాలను సందర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకుని విద్యార్థులతో మాట్లాడారు. ఘర్షణలకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థుల మధ్య సఖ్యత, క్రమశిక్షణ, పరస్పర గౌరవం పెంపొందించేలా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పరిస్థితిని వివరించాలని, వారికి కూడా తగిన అవగాహన కల్పించాలని జిల్లా సమన్వయ అధికారి స్థానిక పోలీసు సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ప్రవర్తనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్నపాటి వివాదాలు పెద్ద ఘర్షణలకు దారితీయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.గురుకుల పాఠశాలలో రాత్రివేళ విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి



తావులేకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. నైట్ డ్యూటీలో తప్పనిసరిగా ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు వాచ్‌మెన్ విధుల్లో ఉండాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేయాలని జిల్లా సమన్వయ అధికారి శ్రీనివాస్ రాయ్ ఆదేశించారు.విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ విషయంలో అధికారులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఇలాంటి



ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సురక్షితమైన వాతావరణం కల్పించాలని, వారి భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని తల్లిదండ్రులు కోరుతున్నారు. అధికారుల తాజా ఆదేశాలైనా గురుకులాల్లో భద్రతా పరిస్థితులను మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి

- నిలిపివేసిన ఓటర్ల హక్కులను తక్షణమే పునరుద్ధరించాలి.
- సీపీఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్.

దేవరకొండ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు వేసే హక్కును కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సీపీఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, నిలిపివేసిన ఓటర్ల హక్కులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.దేవరకొండలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, ఓటు హక్కును నిలిపివేయడం వంటి చర్యలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించి ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించాలని సూచించారు.సార్వత్రిక ఓటు హక్కుపై ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరంగా ఉందని, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగిస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో సుమారు 20 కోట్ల ఓట్ల తొలగింపునకు సంబంధించిన అంశాలు చర్చకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) అమలుకు సంబంధించిన పలు నిర్ణయాలపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వెల్లడించాయని తెలిపారు.చట్టప్రకారం ముగ్గురు ఎన్నికల కమిషనర్లు సమాన హోదా కలిగి ఉంటారని, వారి మధ్య తలెత్తే విభేదాలను ఏకాభిప్రాయం లేదా మెజారిటీ నిర్ణయం ద్వారా పరిష్కరించుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తోందన్నారు. సాంకేతికతపై అతిగా ఆధారపడటం, నోటీసుల జారీలో యాంత్రిక వైఖరి వంటి అంశాలను సుప్రీంకోర్టు సైతం ప్రస్తావించిందని గుర్తుచేశారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు, పక్షపాతానికి తావులేకుండా చూడాలని, అర్హులైన ఏ ఒక్క పౌరుడూ ఓటు హక్కును కోల్పోకుండా ఎన్నికల సంఘం తక్షణ చర్యలు చేపట్టాలని తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల



వెంకటయ్య, కమిటీ సభ్యులు వాడపల్లి యాదగిరి, బిజిలీ లింగయ్య,పాతనబోయిన జ్యోతి, నల్ల శ్రీను, బుడిగ వెంకటేష్, మైనం నర్సింహా, కంభంపాటి అంజి, కె. వెంకటయ్య, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర గిరిజన గురుకులంలో అధికారుల పర్యవేక్షణ

అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చిన విద్యార్థుల ఘటనపై జిల్లా యంత్రాంగం స్పందన





పెద్దవూర నవంబర్ 11(ప్రజాజ్యోతి)

పెద్దవూర గిరిజన గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఉన్నతాధికారులు పాఠశాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.జిల్లా సమన్వయ అధికారి క్రిస్టోఫర్ రాయ్, తహసీల్దార్ ఖాసిం నాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్ నాయక్, పోలీసు సిబ్బంది పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు వారి తల్లిదండ్రులతోనూ మాట్లాడాలని సూచించారు.రాత్రివేళ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, నైట్ డ్యూటీలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక వాచ్‌మెన్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే రాత్రి బస చేయాలని ప్రిన్సిపాల్‌కు స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం మరింత బాధ్యతతో వ్యవహరించాలని, విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.విద్యార్థుల భద్రతే ప్రధాన బాధ్యతగా భావించి, పాఠశాలలో పటిష్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది.

సబ్సిడీ పల్లి విత్తనాల అక్రమ తరలింపుపై జిల్లా యంత్రాంగం

– విచారణకు ఆదేశాలు ప్రైవేటు మిల్లుకు వందలాది విత్తన బస్తాలు చేరిన వ్యవహారంపై ఆరా..

– క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ.. బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం







దేవరకొండ నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయాల్సిన పల్లి విత్తనాలు అక్రమంగా ప్రైవేటు మిల్లుకు తరలించారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వందలాది విత్తన బస్తాలు ప్రైవేటు మిల్లుకు ఎలా చేరాయి? వాటిని అక్కడ నిల్వ చేసేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారు? అసలు ఈ విత్తనాలు ఎవరికి కేటాయించారు? అనే ప్రశ్నలు రైతుల్లో, స్థానికంగా చర్చకు దారితీశాయి.ఈ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలను జిల్లా యంత్రాంగం తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలికితీసేందుకు విచారణ చేపట్టాలని ఆదేశించడంతో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సబ్సిడీపై అందించే విత్తనాలు అర్హులైన రైతులకు మాత్రమే చేరాల్సి ఉండగా, అవి ప్రైవేటు మిల్లుకు చేరడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విత్తనాల కేటాయింపు, పంపిణీ, నిల్వ, రవాణాకు సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలి స్తున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారంలో వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ ఏ మేరకు ఉంది? విత్తనాల తరలింపులో నిబంధనలు ఉల్లంఘించారా? అక్రమాలకు పాల్పడిన వారెవరు? అనే అంశాలపై విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక ఈ వ్యవహారం కేవలం విచారణకే పరిమితమవుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది. రైతులకు అందాల్సిన ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు పక్కదారి పట్టకుండా జిల్లా యంత్రాంగం పారదర్శకంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాలని రైతులు కోరుతున్నారు.

మహిళల భద్రతపై పోలీసుల భరోసా

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మరంపల్లి నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మరంపల్లి మండలంలోని ఆర్చ్‌మెన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాలపై షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు.పోలీస్ అక్క కార్యక్రమం షీ టీమ్స్ సేవలు,వేధింపులపై ఫిర్యాదు చేసే విధానం, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ మల్లేష్, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, భరోసా టీం సిబ్బంది జై పవిత్ర, కే. కిరణ్, కంపెనీ టీమ్ లీడర్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదు నిరంతర పక్రియ అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవచ్చు

- అఖిలపక్ష భేటీలో ఆర్డీవో రమణారెడ్డి

మిర్యాలగూడ,నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ అని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు తమ పేర్లను ఆన్ లైన్ లో గాని బూత్ లెవెల్ ఆఫీసర్ కు దరఖాస్తు చేసుకో వచ్చని మిర్యాలగూడ ఆర్డిఓ ఎన్. రమణారెడ్డి అన్నారు. గురువారం రెవిన్యూ డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో పలు రాజకీయ పార్టీల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో మ్యాపింగ్ కాని 3,300 ఓటర్లున్నారని వారు బూత్ లెవెల్ ఆఫీసర్ ను కలిసి సరి చేసుకోవాలని, ఫామ్ 6 సమర్పించుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నాగమణి,ఎస్ఎ సతీష్, ఎఐఎంఐఎం జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్, ఎంసిపిఐయు నాయకుడు వస్కుల మట్టయ్య, సిపిఎం నాయకుడు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బిఎస్పి నాయకుడు షేక్ గాలిబ్, బిజెపి నాయకులు సిహెచ్.అభి తదితరులున్నారు.



తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది రైతులకు లబ్ధి

రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల

శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి..

పాలకవీడు, నవంబర్ 11(ప్రజా జ్యోతి):

పాలకవీడు ప్రాంత రైతుల సాగునీటి కష్టాలకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో పరిష్కారం లభించనుందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తాను చేపట్టిన పనుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలే అత్యంత సంతృప్తినిస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం 400 కోట్ల రూపాయల ఖర్చుతో కృష్ణా నదిపై నిర్మిస్తున్న జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కృష్ణా, మూసీ నదుల ఆధారంగా ఎత్తిపోతల పథకాలు చేపడుతున్నామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ పథకాలతో మూడు పంటలకు నీరందించే అవకాశం ఉంటుందని చెప్పారు. జాన్‌పహాడ్ లిఫ్ట్ పనులను జనవరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గతంలో ఎంతోమంది ప్రజాప్రతినిధులు పనిచేసినా ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారం లభించలేదని, ప్రస్తుతం చేపడుతున్న పనులతో రైతుల చిరకాల స్వప్నం నెరవేరుతుందని అన్నారు.కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ బుక్యా గోపాల్, మాజీ జడ్పీటీసీ మాలోత్ మోతీలాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, బెల్లం కొండ నర్సింహారావు, మండల నాయకులు,సర్పంచులు, కార్యకర్తలు,ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





దేవరకొండను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

– కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదనల్లో దేవరకొండకు ప్రాధాన్యత కల్పించాలి.

– మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి డిమాండ్

దేవరకొండ, నవంబర్ 11, (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు అంశం తెరపైకి వచ్చిన నేపథ్యంలో, చారిత్రక ప్రాధాన్యత కలిగిన దేవరకొండ ఖిల్లాను కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని దేవరకొండ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ.. 2014లో పది ఉమ్మడి జిల్లాలతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందన్నారు. అయితే అప్పట్లోనే దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు.2019లో మరోసారి జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన సందర్భంలోనూ దేవరకొండ జిల్లా ఏర్పాటు కోసం ప్రజల తరపున పలువురు విజ్ఞప్తులు చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తన అదృష్ట సంఖ్య ఆరు అని చెబుతూ రాష్ట్రంలో 33 జిల్లాలను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు దిశగా ఆలోచిస్తున్న నేపథ్యంలో దేవరకొండ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు.

దూరభారం తగ్గాలంటే దేవరకొండ జిల్లా అవసరం

ప్రస్తుతం దేవరకొండ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలు నల్లగొండ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చంద్రమౌళి తెలిపారు. ముఖ్యంగా డిండి మండలంలోని గుండ్లపల్లి తదితర ప్రాంతాల ప్రజలు జిల్లా కలెక్టరేట్‌తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందన్నారు. చందంపేట మండలంలోని పొగిళ్ల, కంబాలపల్లి వంటి మారుమూల ప్రాంతాల ప్రజలు నల్లగొండకు చేరుకోవాలంటే దాదాపు 120 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని వివరించారు. దీనివల్ల సమయం, డబ్బు వృథా కావడంతో పాటు ప్రజలు అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

భౌగోళికంగా, చారిత్రకంగా ప్రత్యేక గుర్తింపు

దేవరకొండ జిల్లాగా ఏర్పడేందుకు భౌగోళికంగా, చారిత్రకంగా అన్ని అర్హతలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణాన నక్కలగండి ప్రాజెక్టు, తూర్పున పుట్టంగండి ప్రాజెక్టు, పడమరన డిండి ప్రాజెక్టు, ఉత్తరాన గొట్టిముక్కల రిజర్వాయర్ ఉండటంతో పాటు సమీపంలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉందన్నారు. జలవనరులు, అటవీ సంపదతో కూడిన ఈ ప్రాంతం ప్రత్యేక జిల్లాగా ఏర్పడేందుకు అనుకూలంగా ఉందని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా రేచర్ల రాజుల పాలనాకాలంలో నిర్మితమైన దేవరకొండ కోటకు సుమారు 700 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని, ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన చారిత్రక గుర్తింపు ఉందని తెలిపారు.

సోషల్ మీడియా ప్రచారంపై ప్రజల్లో చర్చ

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫ్యూచర్ సిటీ, మహేశ్వరం, కల్వకుర్తి, దేవరకొండ తదితర ప్రాంతాలను కలుపుతూ కొత్త జిల్లా ఏర్పాటు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే దేవరకొండ చారిత్రక ప్రత్యేకతను, ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఇతర ప్రాంతాల్లో కలపకుండా దేవరకొండను స్వతంత్ర జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది నియోజకవర్గ ప్రజల అభిప్రాయమని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రజల చిరకాల కోరికను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో దేవరకొండకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ప్రజల మనోభావాలను గౌరవించి పరిపాలనా సౌలభ్యం కోసం దేవరకొండను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని బోయిని చంద్రమౌళి ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు.



సీసీ కెమెరాల ఆధారంగా కాలుష్య నిందితుడి పట్టివేత!

పెద్దవూర ఎస్ఐ గోపాల్‌రావు చాకచక్యం..

లారీ స్వాధీనం

పెద్దవూర నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని చింతపల్లి గ్రామ శివారులోని ఏఎంఆర్--ఎస్-ఎల్‌బీసీ వరద కాలువలో రసాయన వ్యర్థాలు పారబోసి జలచరాల మృతికి కారణమైన ఘటనలో పెద్దవూర పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. నిఘా కెమెరాలను పరిశీలించి వాహనాన్ని గుర్తించిన పోలీసులు పోతునూరు టోల్‌గేట్ వద్ద లారీని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.దివిస్ పరిశ్రమ నుంచి తీసుకొచ్చిన రసాయన వ్యర్థాలను కాలువలో విడిచిపెట్టినట్లు విచారణలో నిందితుడు అంగోతు మోతీలాల్ నాయక్ వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.నాగార్జునసాగర్ సీఐ బి. శ్రీను నాయక్ గారి పర్యవేక్షణలో, పెద్దవూర ఎస్ఐ జె. గోపాల్‌రావు మరియు పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించారు. పోలీసుల పనితీరును ఉన్నతాధికారులు అభినందించారు.





ధాన్యం ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

ఒకరికి తీవ్ర గాయాలు.. పలువురికి స్వల్ప గాయాలు

వేములపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) :-

వేములపల్లిమండలం శెట్టిపాలెం గ్రామ శివారులో నార్కట్‌పల్లి--అద్దంకి రహదారిపై ధాన్యం లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను మిర్యాలగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో





శెట్టిపాలెం గ్రామానికి చెందిన పెదవంగ వెంకటయ్యకు తీవ్ర గాయాలు కాగా, ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు కాంతారెడ్డి ధాన్యాన్ని ట్రాక్టర్‌లో లోడ్ చేయించి రైస్ మిల్లుకు తరలిస్తుండగా, మహాతేజ రైస్ మిల్లు సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదే సమయంలో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌పై ఉన్న వెంకటయ్య రోడ్డుపై పడటంతో పాటు ధాన్యం మీద పడటంతో తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంకటయ్యకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఆర్టీసీ బస్సులో సుమారు 44 మంది ప్రయాణికులు ఉండగా, ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు.

నిరుపేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు అభినందనీయం

గరిడేపల్లి,నవంబర్ 11(ప్రజా జ్యోతి):

నిరుపేద విద్యార్థులు చదువు కు దూరం కాకూడదనే లక్ష్యం తో ఎస్‌టీయూ సంఘం,ప్రాణక్ హీలింగ్ యోగ సంస్థ సంయుక్త సహకారంతో అండగా నిలిచా రు.బుధవారం సూర్యాపేట జి ల్లా గరిడేపల్లి మండలం రాయ నిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో 22 మంది విద్యార్థుల కు రూ.5,500 పరీక్ష ఫీజులను నగదు రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగమణికి అందించారు.ఈ సందర్భంగా ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద,బలహీన వర్గాల విద్యార్థు లకు అండగా నిలవడం అభినం దనీయమన్నారు.దాతల సహ కారంతో ఎనిమిది పాఠశాలల్లో ని 250 మంది విద్యార్థులకు రూ.60 వేల పరీక్ష ఫీజుల సా యం అందించడం గొప్ప విష యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు, విద్యార్థులకు బూట్లు, సాక్సుల వంటి సౌకర్యాలు కల్పించడం లో ఉపాధ్యాయ సంఘాల కృషి ఉందన్నారు.ఈ కార్యక్రమానికి కృషి చేసిన ఎస్‌టీయూ నాయ కుడు పాలూరు అంజయ్యను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న వారు తిరిగి ఆయా పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు నాగమణి, పద్మ, ఎస్‌టీయూ నాయకులు కె.వి. సత్యనారాయణ,కె.వీరరాఘవులు, పిట్టల నాగేశ్వరరావు, మీ సాల నరసింహారావు, జానకి రెడ్డి,హరిలాల్,శశికళ,విజయ నిర్మల, ప్రదీప్, ఉష తదితరులు పాల్గొన్నారు.

